




మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 7 మార్చి 2024 పేజీలు 8


# మా జోలికి వస్తే బొంద పెడతాం

- అది మోడీ అయినా కేడైనా ఒకే
- రాష్ట్రానికి నిధులు ఇవ్వకుంటే మోదికి వ్యతిరేకంగా ఉద్యమం
- పాలమూరు పచ్చగా ఉండాలి అంటే కేంద్రంలో కాంగ్రెస్ రావాలి
- పదేళ్ళపాటు రాష్ట్రాన్ని దోచిన కెసిఆర్ ప్రభుత్వం
- రాష్ట్రంలో 14 ఎంపి సీట్లు గెలువాలి
- పాలమూరు ప్రజాదీవెన సభలో సిఎం రేవంత్ రెడ్డి





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్రంలో పది సంవత్సరాలు బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో పది సంవత్సరాలు టిఆర్‌యస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగాయి. ప్రజా దీవెనతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ రాజ్యం మాత్రం పదేళ్ళ అధికారంలో ఉండకూడదా? కాంగ్రెస్ ప్రభుత్వ జోలికి వస్తే ఎంతటివారైన వదిలిపెట్టేది లేదు అని బొంద పెట్టేది ఖాయం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి చేపట్టిన న్యాయ యాత్ర ముగింపు సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో యంవియస్ డిగ్రి కళాశాల మైదానంలో ప్రజా దీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రేవంత్ రెడ్డి హాజరైయారు. డిసిసి అధ్యక్షుడు జి. మదుసుధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభకు రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, చల్లా వంశీచంద్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేంవత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాని పడగొడతామని బెదిరిస్తున్న సన్యాసులకు ఒక్కటే చెబుతున్నా, మా జోలికి వస్తే చూస్తూ ఊరుకొం బొంద పెడతాం. అది ఎంతటివారైన మోడీ అయిన, కెడీ అయిన వదిలిపెట్టేదే లేదు. అని ఘాటుగా విమర్శించారు. పది సంవత్సరాల పాటు కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి టిఆర్‌యస్‌లు అధికారంలో ఉన్నాయి. ఇందిరమ్మ రాజ్యం వచ్చి మూన్నెళ్ళు కాకుండానే ప్రభుత్వాని పడకొడుతారా? ఆ దమ్ము ధైర్యం ఎవరికి ఉంది అని ప్రశ్నించారు. ఇటీవల హైద్రాబాద్‌కు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీని మర్యాదపూర్వకంగా కలిసి మెట్రో రైళ్ళు,

2లో





# పన్ను వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలి

## - అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్యపరమైన ఆస్తులకు సంబంధించిన పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్య భవనాలు, ఆస్తులను గుర్తించి పన్నుల వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో అలసత్వం వహించవద్దని తెలిపారు.





వేసవిలో ప్రజలకు తాగునీటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి లభ్యతను నిర్ధారించుకుని అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మున్సిపాలిటీలలో బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రదేశాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పార్కుల్లో పక్షులు, ఇతర మూగ జీవుల కోసం నీటి కుంటల ఏర్పాట్లు చేయాలని సూచించారు. నర్సరీలలో లక్ష్యానికి తగ్గట్లుగా మొక్కల లభ్యతను ఏర్పాటు చేయాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మున్సిపాలిటి వార్డుల్లో ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్ సహా పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల కమిషనర్లు, డీఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని శేరుపల్లి గ్రామ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై ఆకర్షణీయమైన బోధనాభ్యాసన సామాగ్రి ఉపయోగించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. నేటి స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా కలెక్టర్‌గా భార్గవ్, జిల్లా విద్యాశాఖాధికారిగా చైతన్య, మండల విద్యాధికారిగా కార్తీక్, ప్రధానోపాధ్యాయురాలిగా సంధ్య వ్యవహరించారు. మొత్తం 24 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ బోధన అందించిన నేటి ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్రం గౌడ్, నోడల్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహ, రమేష్, గ్రామ పెద్దలు, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దగోపులాపూర్‌లో వార్షికోత్సవ వేడుకలు



**దేవరకద్ర (కౌకుంట్ల)మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలం పెద్ద గోపులాపూర్ గ్రామంలో బుధవారం శివాలయంలో ఐదో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నామస్మరణ గ్రామమంతా మారుమోగింది. స్వామివారిని రకరకాల పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విగ్నేశ్వరుని పూజ నవగ్రహ పూజ హోమ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వినయ్ నాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 11వ వార్డు రామ్ నగర్ కాలనీకి చెందిన రాములు యాదవ్ బుధవారం మృతి చెందాడు. వార్డు కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా , తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ , కౌన్సిలర్స్ జయసుధ మధు గౌడ్, బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సూరిలు కలిసి రాములు యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.

## సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానం

**ధన్వాడ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నే శ్రీనివాస్ రెడ్డికి మరొకసారి ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తూ బిఆర్ఎస్ అధినేత మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ సంద బాల్ చందర్ ముదిరాజ్ మన్నె శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించడం జరిగింది.



## మా జోలికి వస్తే బొంద పెడతాం

(మొదటిపేజీ తరువాయి)

మూసి రివర్ డెవలప్‌మెంట్, ప్రాజెక్టుల జాతీయ హోదా, ఇతరత్ర ప్రాజెక్టులపై వినతి ప్రతం ఇస్తే దీనిని కూడా రాజకీయ కోణంలో చూడడం నీచమైన చర్య అని మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు రాని పక్షంలో మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించలేదు అని, యూనివర్సిటికి నిధులు ఇవ్వలేదు అని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయలేదు అని కేంద్రం ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో పదేళ్ళపాటు అధికారంలో ఉన్న బిఆర్‌యస్ పార్టీ ప్రజలను అన్ని విధాల వంచించారు. దోపిడికి తెరలేపి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. బిఆర్‌యస్ అంటే అది బిల్లా రంగా సమితి అని వాఖ్యానించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాగుపడాలి అంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి. అందుకు ప్రజలు అంతా కలిసికట్టుగా 14 ఎంపి స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా సహకరించాలి అన్నారు. విద్య, వైద్య, ఉపాధి, సాగు రంగాల్లో ప్రత్యేక చర్య తీసుకొని ఈ జిల్లాను బాగుచేస్తాను అని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలను ఎప్పటికి మరిచిపోరాదు అని మంత్రులు, ఎమ్మెల్యేలను ఆయన కోరారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోత పథకాన్ని పూర్తిచేసేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటాము అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దుతాము అన్నారు. ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా నిధులు కెటాయిస్తాము అన్నారు. ఈ కార్యమ్రకంలో జడ్చర్ల ఎమ్మెల్యే



అనురూద్‌రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డా॥ ఫర్ణికారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశికృష్ణ, షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, గద్వాల జడ్‌పి చైర్మన్ సరిత, రాష్ట్ర మైనారీటి ఫైనాస్ కార్పోరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి డా॥ మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డి..**

మహబూబ్‌నగర్‌లో జరిగిన ప్రజాదీవెన బహిరంగ సభలో పాల్గోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని ప్రజలకు పరిచయం చేశారు. త్వరలో అధిష్ఠానం ఆయన పేరు ఖరారు చేస్తుందని ప్రకటించారు. జీవన్‌రెడ్డి సేవాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిఎం కోరారు. ప్రజావేదిక సభకు ఉమ్మడి జిల్లా నుండి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద మహిళకు ఆపరేషన్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**ఉప్పునుంతల అచ్చంపేట మేజర్ న్యూస్ :** బీమరోసారి అచ్చంపేట ప్రభుత్వాసుపత్రిలో సర్జరీ చేసిన స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండలం అవసలికుంట గ్రామానికి చెందిన బాలమణి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో గర్భసంచి సమస్యతో బాధపడుతున్నది పేద మహిళ అయినా బాలమణి ప్రైవేట్ కు హాస్పిటల్ కి వెళ్లి ఆపరేషన్ చేపించుకునే ఆర్థిక స్తోమత లేక అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి వచ్చిన విషయం తెలుసుకొని స్వతహాగా హాస్పిటల్ కి వెళ్లి బాధిత మహిళకు గర్భసంచి ఆపరేషన్ చేయడం జరిగింది వారు తెలిపారు అదేవిధంగా ఆస్పత్రికి కావాల్సిన స్టాపు సామాగ్రిని త్వరలోనే సమకూరుస్తామని అన్ని అంగులతో అచ్చంపేట ప్రభుత్వాసుపత్రిని పేదలకు వైద్యం వందే విధంగా అందుబాటులోకి తెస్తామని వారన్నారు సర్జరీ విజయవంతం కావడంతో కుటుంబ సభ్యులు గౌరవ ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభు డాక్టర్ మహేష్ డాక్టర్ ప్రశాంత్ పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో భాగంగానే బదిలీలు జరుగుతాయి..

- పంచాయతీ కార్యదర్శుల బదిలీల పై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు
- కనీస అవగాహన లేని బిఆర్ఎస్ నేతలను చూస్తే సిగ్గు అనిపిస్తుంది
- జిల్లా పరిషత్ చైర్మన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



**గద్వాల మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో బదిలీలు అనేటిది సహజం. అందులో భాగం గానే, పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం బదిలీలే చేసింది. గత ప్రభుత్వంలో ఇదే పంచాయతీ కార్యదర్శులు రోడ్ల మీదకి ఎక్కి ధర్నాలు చేస్తుంటే కనీసం స్పందించలేదు. అలాగే పంచాయతీ గ్రామపంచాయతీ కార్యదర్శులపై అనేక వేధింపులు గత ప్రభుత్వంలో జరిగాయి. కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. కొందరు ఉద్యోగాలు వదిలిపోయారు. గతంలో మీ నాయకుడు గురుకుల పాఠశాల అధికారిని గొంతు నులిమి, దుర్భాషలాడింది నిజం కాదా? ఇప్పుడు అవాకులు, చవాకులు, పలుకుతున్నారు. గతంలో ఆశ కార్యకర్తలు మీ నాయకుడి దగ్గరికి సమస్యలు చెప్పుకోవడానికి పోతే మీ నాయకుడు వాళ్ళని దూషించిన తీరు మరిచిపోయారు అనుకున్నారా, అలాంటి నాయకుడు ఇప్పుడు ఎట్లా మంచి నాయకుడు అవుతాడో మీరే చెప్పాలి. గతంలో ఏనాడు ప్రభుత్వ ఉద్యోగుల గురించి వారి సమస్యల గురించి పట్టించుకోని మీరు, ఇప్పుడు శ్రీరంగనీతులు చెప్పడం విడ్డూరంగా ఉన్నది. ఇప్పుడు ఉద్యోగుల పట్ల మొసలి కన్నీరు కార్చడం చూస్తే గురువింద సామెత గుర్తుకొస్తుంది. ఈ కార్యక్రమంలో శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్, నల్లారెడ్డి, మాల శ్రీనివాసులు, బీరెల్లి రవీందర్ రెడ్డి, బంగి నవీన్, సంగాల మద్దిలేటి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ ప్రసంగం గద్వాలలో జిల్లా బిజెపి కార్యాలయంలో వీక్షిస్తున్న డ్వాక్రా మహిళలు మరియు బిజెపి నాయకులు



**గద్వాల మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలకత్తాలో డ్వాక్రా మహిళలు మరియు ఎన్‌జిఓ సంఘాలను ఉద్దేశించి ప్రసంగాన్ని గద్వాల పట్టణ కేంద్రంలో జిల్లా బిజెపి కార్యాలయం లో వర్చువల్ ద్వారా నియోజకవర్గ డ్వాక్రా మహిళా సంఘాలు మరియు బిజెపి నాయకులు వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు మాట్లాడుతూ పది కోట్ల మంది మహిళలకు ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4 నాలుగు కోట్ల ఇండ్లు నిర్మించడం, చట్టసభలలో 33% రిజర్వేషన్లకు పూనుకోవడం, ముస్లిం మహిళల కోసం త్రిపుల్ తలాక్ రద్దు, రాష్ట్రపతిగా ద్రౌపతి మూర్ము చేయడం, బేటి పడావో, బేటి బచావో, సుకన్య సమృద్ధి యోజన ఇలా ఎన్నో పథకాలు ఇచ్చి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, గద్వాల బిజెపి ఎమ్మెల్యేఅభ్యర్థిగా పోటీ చేసిన బలిగేర శివ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి,రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండలపద్మావతి, కౌన్సిలర్ రజక జయశ్రీ, ఓబీసీమోర్చ అధ్యక్షుడు దాస్, ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,మండల అధ్యక్షుడు హోనిమి రెడ్డి, జిల్లా బిజెపి సీనియర్ నాయకులు రజక నర్సింహా,దరూర్ కిష్టన్న, అనిల్,ఢిల్లీ వాలా క్రిష్ణ, అశోక్, రాజు, తదితరులు ఉన్నారు.

## మన్నే శ్రీనివాస్ రెడ్డికి అభినందనల వెల్లువ



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ రెండవసారి అభ్యర్థిగా మన్నే శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖరావు ప్రకటించిన విషయం విధితమే. మహబూబ్ నగర్ జిల్లా నవాబు పేట్ మండలం సొంత మండలం కావడంతో నవాబు పేట్ మండల ప్రజా ప్రతినిధులు బి.ఆర్.ఎస్నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందనలు తెలిపారు.

## 30రోజుల కార్యాచరణకు ప్రణాళికలు సిద్ధం చేయండి



**ఉట్కూర్ మేజర్‌న్యూస్:** ఉట్కూర్ మండలం కేద్రంలోనీ ఉట్కుర్ బాలు ర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధి కారి వెంకటయ్య మాట్లా డుతూ నారాయణ పేట్ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఉపాధ్యాయులు తమ తరగతి గదిలో విద్యార్థులను వారి స్థాయిలకు అనుగుణంగా, ఏ,బి,సీ,గ్రేడ్ లుగా విభజించాలని వెనుకబడిన, బి ,సీ గ్రేడ్ విద్యార్థులను, ఏ, గ్రేడ్‌లోకి తీసుకొని వచ్చుటకు గాను ఈ 30రోజులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు పర చాలని అన్నారు. అలాగే పదవ తరగతి పరీక్షలో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వర్తించే వారు కూడా అందుకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. మిగిలిన పాఠాలను పూర్తి చేయుటకు కూడా తగిన ప్రణాళిక ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, యఫ్ యల్, యన్,నోడల్ అధికారి సురేష్,కాంప్లెక్స్ ప్రధాన్షోధ్యాయులు సత్య నారాయణ, సెక్రెటరీలు, జగదీష్, యం.లక్ష్మారెడ్డి, ధనుంజయ, సీ,ఆర్,పి,లు భీమన్న, మహేష్, రాజశేఖర్, రోలుకృష్ణ, గోపాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అమోఘం




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ సేవలు అమోఘమని బసవతా రకం క్యాన్సర్ ఆసుపత్రి ప్రముఖ వైద్యుడు డాక్టర్ రాజేష్ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆప్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఆకలితో ఉన్న బాటసారిలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రాజేష్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ హాజరై ప్రారంభించారు, ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు, కల్వకుర్తి అధ్యక్షుడు లయన్ కల్మీ చర్ల రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడంతో పాటు బస్సులలో ప్రయాణించేవారి ఆకలి తీర్చడానికి ఈ కార్యక్రమం దోహద పడుతుందన్నారు, కల్వకుర్తికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త జూలూరి చంద్రమౌళి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు జూలూరు రమేష్ బాబు కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో 4వందల మంది ప్రయాణికులకు భోజనం అందించామన్నారు, రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందిస్తామని రమేష్ చెప్పారు, ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్, గుబ్బ కిషన్, రవి గౌడ్, సతీష్, దారమోని గణేష్ ,తడక మల్ల సుధీర్, ఉప్పు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# మహిళా పక్షపాతి ప్రధాని నరేంద్రమోడీ - బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పురుషులతో సమానంగా మహిళా ఉన్నతికి శ్రమిస్తున్న మహిళా పక్షపాతి ప్రధాని నరేంద్ర మోదీ అని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ కొనియాడారు. బుధవారం వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన వనపర్తి పట్టణం గాంధీ నగర్ లో నారి శక్తివందన్ అభినందన్ కార్యక్రమం, ప్రధానమంత్రి ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. నారీ శక్తి వందన్ అభినందన్ కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా కాలనీ మహిళలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గడిచిన పదేళ్లలో మహిళాభ్యున్నతికై అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, మహిళా ఆత్మగౌరవకోసమై 11 కోట్ల మరుగుదొడ్లు, కట్టెల పొయ్యి ద్వారా వంటచేసి అనారోగ్యానికి గురవుతున్న మహిళా మూర్తులకు పీఎం ఉజ్వల యోజన ద్వారా 10 కోట్ల ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, 2020 నుంచి 2029 వరకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నాడని, కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 12 వారాలు స్థానంలో 26 వారాలు చేశారని, స్వాతంత్రం వచ్చి 60 ఏళ్ల వరకు బ్యాంకు మెట్లెక్కని మహిళలకు 50 కోట్ల జీరో జన్ ధన్ అకౌంట్లు తెరిపించారని, 4 కోట్ల మహిళలకు పీఎం ఆవాస్ యోజన ద్వారా పక్కా ఇల్లు నిర్మించి గృహప్రవేశం చేయించారని, పురిటిలోనే అమ్మాయిలను చంపేస్తున్నారని తద్వారా బాలికల జనాభా తగ్గుదలను గుర్తించి పీఎం సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడపిల్లల జనాభాను పెంచారని, జాతీయ హెల్త్ మిషన్‌తో ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించి శిశువు మరియు మాతృ మరణాలను పూర్తిగా తగ్గించారని ఇలాంటి అనేక పథకాలు కేవలం మహిళాల కోసమే ప్రవేశపెట్టి మహిళ పక్షపాతిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోడీ మహిళలంతా మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, బి.కుమారస్వామి,ఏ. సీతారాములు, జిల్లా అధికార ప్రతినిధి , మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ,మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన, యువ మోర్చా నాయకులు కదిరే మధు, యువ మోర్చా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువర్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్, పట్టణ కార్యదర్శి ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెంచుల ఆరాధ్య దేవుడు కాలభైరవుడు



**లింగాల, మేజర్ న్యూస్:** దట్టమైన అటవీ ప్రాంతంలో నివసించే చెంచులు ఆరాధ్యదైవంగా కొలిచే శిల్పం నల్లమల ప్రాంతంలోని దట్టమైన అడవిలోని బౌరపూరు చెరువు గట్టున వెలిసింది. ఎంతో విశిష్టత కల్గిన బౌరాపూరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ను అదేవిధంగా శ్రీశైలం క్షేత్రంలో వెలసిన మల్లన్నను దర్శించుకొన డానికి వెళ్ళేభక్తుల కోసం కానీ అడవిలో కాలి నడకన వచ్చే బాటసారుల దప్పిక తీర్చడానికి, వన్యప్రాణుల దాహర్తి తీర్చడానికో 17 శతాబ్దంలో ఈ చెరువును నిర్మించినట్లు ఇక్కడి శాసనాల ద్వారా తెలుస్తుంది.శ్రీశైల క్షేత్రానికి రోడ్డు మార్గంలేని రోజుల్లో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలోని వివిధ జిల్లాలకు చెందిన శివ భక్తులు శ్రీశైల మల్లన్నను దర్శించుకోవడానికి బౌరాపూరు ద్వారానే కాలి నడకన వచ్చేవారు. శ్రీశైలం క్షేత్రనికంటే 300 ఎళ్ళు పూరాతనమైన బౌరాపూరు భ్రమరంభ మల్లికార్జునుని దర్శించుకునే వారు. తర్వాత ఇక్కడినుండి శ్రీశైల క్షేత్రానికి భక్తులు బయలు దేరువారు. దట్టమైన అడవి ప్రాంతంలో కృర మృగాలు ఇతర జంతువుల దాడుల నుండి రక్షణ కోసం వందల సంఖ్యలో కాలినడకన వెళ్లే వారికి అడవిలో నివసించే చెంచులు పూర్తి సహాయ సహకారాలు అందించే వారని, చెంచులకు ఆహార పదార్థాలు ఇస్తే ఎంతో సంతోషించే వారని చెంచులు చెప్పుకుంటారు. అయితే పాదచారులుగా వచ్చే భక్తులకు, చెంచులకు బౌరాపూరుకు చేరుకోగానే అక్కడుండే భైరవుడిని పూజిస్తే ఎలాంటి భయం ఉండదని కూర మృగాలు సైతం ఎలాంటి దాడులు చేయవని భక్తుల నమ్మకం.ఇప్పటికి చెంచులు వేటకు వెళ్ళిన, తేనే తీసెందుకు కొండ లోయలోనికి వెళ్లినప్పుడు తప్పని సరిగా భైరవున్ని దర్శించుకుంటారు. అడవుల్లో దొరికే తేనే ఇతర జంతు మంసాలను భైరవుడికి నైవేద్యంగా పేడుతుంటారు. చెంచు ఆరాధ్య దైవం లింగమయ్య తర్వాత భైరవుడినే ఎక్కువగా పూజిస్తారు. అందుకే చెంచుల పేర్లు లింగమయ్య, బయన్న అని ఉంటాయి. ఈనాటికి బౌరాపూరులో ఉన్న భైరవ విగ్రహం పూజలందుకుంటుంది. ఒకచేతిలో కర్ర మరో చేతిలో తాడుతో నల్లరాతితో ఉన్న ఈ విగ్రహం భయంకరంగా కన్పిస్తున్నపటికి ఎంతో మహిమలు ఉన్నయని భక్తుల విశ్వాసం. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2016 నుండి శివరాత్రి సందర్భంగా చెంచుపెద్దల సమక్షంలో చెంచులపండుగను ప్రభుత్వపరంగా బౌరాపూరులో చెంచుల పండుగను జరుపుకుంటున్నారు. అదే స్పూర్తితో ఈనెల 7,8 తేదీలలో బౌరాపూరులో చెంచుల పండుగను ప్రభుత్వ పరంగా నిర్వహించబోతున్నారు. ఇప్పటికైన చెంచుల అభయదాత భైరవస్వామి రాతి విగ్రహానికి భద్రత కల్పిస్తు భ్రమరంభ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ చర్యలు చేపట్టలని చెంచు గిరిజనులు కొరుతున్నారు.

# పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుతున్న పదో తరగతి విద్యార్థుల పరీక్షల సన్నద్ధతపై షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో గతేడాది కంటే ఈ సారి ఉత్తీర్ణత శాతం పెరగాలని, వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందిందని, వారికి చదవడంలో ఏవైనా సందేహాలుంటే అధ్యాపకులు నివృత్తి చేయాలని సూచించారు. పరీక్షల్లో అతి ముఖ్యమైన అంశాలపై అధ్యాపకులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆంగ్లం, హిందీ, గణితంపై విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చక్కని ఆహార నియమాలు పాటించాలని, ఏవైనా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, ఏఎస్సీడీవో మల్లేషం, సూపరింటెండెంట్, హెడబ్ల్యూవోలు, ట్యూటర్లు పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గోడపత్రిక విడుదల



**అయిజ మేజర్ న్యూస్ :** ఈనెల 9 10 వ తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదు నందు జరగబోయే పౌర హక్కుల సంఘం ముగింపు సభను జయప్రదం చేయాలని బుధవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పౌర హక్కుల సంఘం రాష్ట్ర నేతలు గద్వాల్ సుభాన్ విజయభాస్కర్ రెడ్డి మహేష్ గోడపత్రికను విడుదల చేశారు మండలంలోని ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌరహక్కుల 50 వసంతాల ముగింపు కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు బహుజనులు అందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఇప్పుడు ఏకం కాకపోతే ఇంకెప్పటికీ రాజ్యం మన వషం కాదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు మండల అధ్యక్షులు నాగరాజు డాక్టర్ రాజు మాదిగ నాగదొడ్డి సత్యన మాదిగ పులికల్ శంకర్ మాదిగ లతోపాటు మండల ప్రజలు గ్రామ ప్రజలు ఉన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజను మార్కెట్లోనే విక్రయించాలి : మార్కెట్ కార్యదర్శి భగవంతు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రైతులు పండించిన ప్రతి గింజను వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోనే విక్రయించాలని మార్కెట్ కార్యదర్శి భగవంతు తెలిపారు. బుధవారం 404 క్వింటాల 10కిలోల వేరుశనగ మార్కెట్ యార్డ్ కు రైతులు తేవడం జరిగిందని గరిష్ట దర 6959 రూపాయల 99 పైసలు, కనిష్ట ధర 4వేల 9 రూపాయి, మోడల్ ధర 6వేల 4వందల 69 రూపాయల ధర పలికిందని భగవంతు వెల్లడించారు, రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని పండించిన పంటను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని కోరారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు భగవంతు పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా సాగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కొలువు దీరిన శ్రీ లక్ష్మీ, పద్మావతి, వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి, వేకువ జామున సుప్రభాతంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి, స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఉప్పు ఆంజనేయులు, కల్వ నరేందర్, హరికృష్ణ కోటాల్ గడ్డ రవి, గుబ్బ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని ధర్నా



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఎల్ఆర్ఎస్‌ను ప్రభుత్వం ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం భారత రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక నాయకులు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ శ్రీను నాయక్ వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, ఆ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు మధు, వెల్దండ రామ్ రెడ్డి, వెంకటయ్య, ఆమనగల్ అర్జున్ రావు, పత్యానాయక్, సుభాష్, కల్వకుర్తి కౌన్సిలర్లు భోజిరెడ్డి, సైదులు గౌడ్, రాచోటి శ్రీశైలం, మాజీ సర్పంచు ఎముక జంగయ్య, నాయకులు చెన్నకేశవులు, దారమోని గణేష్, వట్టెపు కిషోర్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంకు తరలి వెళ్లిన శివ భక్తులు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల లోని కోదండరామస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా శివస్వాముల ఇరుముడి కార్యక్రమం జరిగింది. శ్రీశైలంలో వెలసిన మల్లన్న స్వామికి 41 రోజులపాటు కఠినమైన నియమనిష్టలతో దీక్ష తీసుకున్న శివ స్వాములు సామూహికంగా ఉదయము అభిషేకం,పడిపూజతో పాటు సాంప్రదాయ రీతులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు కోనేటి వెంకటస్వామి, కొత్తకుంటపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీల నిర్వహణ

### - మహిళలు అన్ని రంగాల్లో ఏదగాలి - డిహేచ్ఈడబ్ల్యూకోఆర్డీనేటర్ శ్వేత




**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్నటువంటి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ జిల్లా కోఆర్డినేటర్ శ్వేత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అందుకుగాను ఇతరుల మీద ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదగాలని తెలిపారు ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని అదేవిధంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మరియు రంగోలి పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారినిలు ఉమాదేవి, వనిత మరియు ఐసిడీఎస్ ఎస్ డబ్ల్యూ వేణుగోపాల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ కృష్ణవేణి మరియు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 193 పశువులకు గాలికుంటు టీకాలు : పశు వైద్య అధికారి డాక్టర్ నరేందర్



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నటువంటి గాలికుంటు టీకాలను అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేందర్ అన్నారు మండల గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయిచెడు గ్రామంలో 193 పశువులకి టీకాలు వేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు నేడు కంసాన్పల్లి కంసాన్పల్లి తండా 11న గువ్వలోనిపల్లి 12 జప్తి సద గోడు 13న కొరటికల్లు 14న మరిపల్లి 15న లతీపూర్ 16న ముల్గర పెద్దాపూర్ 18న పెనిమిళ్ళ సిబి తండా 19న లక్ష్మాపూర్ 20న అయ్యవారిపల్లి 21 న మామిళ్ళపల్లి సిబి తండా 22న విరాట్వాన్పల్లి 23న దాసర్లపల్లి 26న సూర్య తండా 27న దాసర్లపల్లి 28న తిప్పాపూర్ తిప్పాపూర్ తాండ 38న దేవదారి కుంట తండా ఉప్పరపల్లి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు గ్రామాల్లో పశు వైద్య అధికారులు వచ్చినప్పుడు పాడ్ రైతుల సకాలంలో వచ్చి టీకాలు వేయించుకోవాలని వారి వారన్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది బాలకోటి కల్పన చెన్నయ్య ఎండి అబీబ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజ జాతరలో హెూరా హెూరీగా సాగిన పొట్టేళ్ల పందాలు





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధి లో వారం రోజులుగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజున పొట్టేళ్ల పందాలు హెూరాహెూ రీగా సాగాయి. ఈ పందాలు ప్రారంభించిన అనంతరం ఆద్యాంతం ఆసక్తికరంగా సాగాయి బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు పోటీలు తలపడుతున్న తీరును చూస్తూ హీలీలలు వేస్తూ ఉర్రుతలుగారు, బ్రహ్మోత్సవాలలో విజేతలుగా నిలిచిన వారి వివరాలు ఇలా ఉన్నాయి మొదటి బహుమతి కిల్లర్ గ్రూప్ హైదరాబాద్ ఈ బహుమతిని పారిశ్రామికవేత్త జల్లాపురం కిషోర్ ఇచ్చిన గొట్టె పోటెల్లా పందెం లో మొదటి బహుమతి 50,000/-రూలను అందజేసిన జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,జోగులాంబ ఆలయ మాజీ ధర్మకర్త దేవర జయన్న, కేశవరం మాజీ సర్పంచ్ ఠాగూర్ కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. రెండో బహుమతి డెక్కన్సీ ఫైటర్స్ హైదరాబాద్ మూడో బహుమతి ప్రభాస్ గొందిపర్ల కర్నూలు జిల్లా నాలుగో బహుమతి రమేష్ ఆంధ్ర కట్ల నంద్యాల.

## విద్యా సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేయండి : ఎంఈఓ లక్ష్మణ్ నాయక్



**పానగల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఆదేశించారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కిష్టాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రెమొద్దుల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కిష్టాపూర్ పాఠశాలలో జరిగిన ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు, 4,5 తరగతి గదులకు వెళ్లి సబ్జెక్టుల వారిగా విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు తెలుసుకున్నారు, అనంతరం రేమద్దుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పలు సలహాలు సూచనలు చేశారు, కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పి గోవిందు తదితరులు ఉన్నారు.

## కట్టమిది ఎల్లమ్మ జాతర సందర్భంగా క్రీడ పోటీల నిర్వహణ

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యర్శి శ్రీనివాస్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ కట్టమేది ఎల్లమ్మ జాతర సందర్భంగా జిల్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అధ్వర్యంలో జిలాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించడం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు ఇట్టి క్రీడా పోటీలో ఇందులో 26 జట్లు పాల్గొన్నారు కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నరం వెంకటప్ప రాఘవేంద్రగౌడ్ అంజప్ప దస్తగిరి మొగులప్ప. తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

## - అడ్డుకోవడంలో కాంగ్రెస్ విఫలం
## - రాజ్యాంగాన్ని కాపాడటం కోసమే బీఎస్పీబీఆర్ఎస్ పొత్తు
## - డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



**ఉప్పునుంతల అచ్చంపేట, మేజర్‌న్యూస్:** దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని, దీన్ని అడ్డుకోవలసిన కాంగ్రెస్ పరోక్షంగా బీజేపీకి వత్తాసుపలుకుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బుధవారం ఆరోపించారు అచ్చంపేటలో ఏర్పాటు చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్న అయన కేంద్రంలో తిరిగి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రక్షించడం కోసమే బీఎస్పీ,బిఆర్ఎస్ తో కలిసి రానున్న లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తుందని వారన్నారు. దేశంలో విచ్ఛిన్నకర అజెండాను అమలు చేస్తున్న బీజేపీని అడ్డుకోవడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు.జన్వాడలో ప్రార్థన మందిరంపై దాడి జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించలేదని ఆయన విమర్శించారు.బీఎస్పీ-బీఆర్ఎస్ పొత్తు బహుజనుల ఆకాంక్ష అని తెలిపిన ఆయన రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడానికి బీఎస్పీ బీఆర్ఎస్ తో జతకట్టినట్లు వివరించారు బహుజనులకు న్యాయం జరగాలనేది పార్టీ లక్ష్యమన్న అయన ఈ పొత్తుతో ప్రజలకు మంచి జరగబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కారణమైన బిఆర్ఎస్ తో బీఎస్పీ కలవడం సంతోషకరమన్నారు.రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీఎస్పీ- బీఆర్ఎస్ పోటీ చేసే స్థానాలపై త్వరలోనే విధివిధానాలు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రజలు బీఎస్ప టిఆర్ఎస్ కూటమిని ఆశీర్వదించాలని వారు కోరారు టిఆర్ఎస్ పాలనలో కుంభకోణాల మాయం అని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఒక్క కూడా బయట పెట్టలేదని వారు విమర్శించారు కాంగ్రెస్ ఆరు గంటలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో ఈవెంట్ మేనేజ్మెంట్ చేస్తున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులు రోడ్లమీద కు వచ్చే పరిస్థితి ఏర్పడదని వారు విమర్శించారు ఉద్యోగ నియామకాలలో మహిళలకు అర్జంటల్ రిజర్వేషన్ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో బిఎస్పి గెలవాలనే ధరస్ నిశ్చయంతో పార్టీ శ్రేణులు పని చేయాలని వారు సూచించారు గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యా ఉద్యోగాల వ్యవసాయ రంగాల్లో నాగర్కర్నూల్ ప్రాంతం పూర్తిగా వెనుకబడిపోయిందని వారు విమర్శించారు బీఎస్పీ బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులు ఎక్కడెక్కడ కలిసి పోటీ చేశారని వివిధ విధానాలను త్వరలో మీడియాకు వెల్లడిస్తామన్నారు అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గం లోని శ్రీశైలం ఉత్తర ద్వారంగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమామహేశ్వర దేవాలయమును బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దర్శించుకున్నారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ సభ్యులు ఆయనకు ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదలను అందజేశారు ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం అచ్చంపేట నియోజకవర్గం ఇన్చార్జి సూగూరి బాబు మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ ఎంపీ ఎంపీగా గెలిపించుకోవడానికి హవీరమంగా ప్రాణాలు ప్రాణంగా పెట్టైనా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ప్రభుత్వం ప్రజలను ఎట్లా మోసం చేస్తుందో ప్రజలకు వివరిస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు అధ్యక్షులు గుద్దటి మల్లయ్య ఉపాధ్యక్షులు పానుగంటి ఈశ్వర్ జనరల్ సెక్రెటరీ జాకీర్ హుస్సేన్ ఉల్పర రామ్ పటేల్ రమేష్ సాహెబ్ అన్ని మండలాల అధ్యక్షులు గ్రామ కమిటీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం గండిలో పూజలు చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి





**గోపాలపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో డాక్టర్ జి చిన్నారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొని ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు భారీ ఊరేగింపుతో మండల కేంద్రానికి వచ్చి బస్టాండ్ దగ్గర ఉన్న మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలేశారు అదేవిధంగా రచ్చ కట్ట దగ్గర ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేశారు గోపాల్పేట నుండి తాడిపర్తి మున్ననూరు మీదుగా స్వంతగ్రామమైన జయన్న తిరుమలాపూర్ గ్రామానికి వెళ్లి అనంతరం వనపర్తికి వెళ్లారు చిన్నారెడ్డి వెంట కుమారుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ మెడికల్ విభాగం జిల్లెల్ల ఆదిత్య రెడ్డి మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి నాయకులు లక్ష్మణ్ దేవరాజ్ బాలనాయుడు ప్రేమ్ కుమార్ రాము.

## తెలంగాణ సాహిత్య ధ్రువతార గడియారం రామకృష్ణ శర్మ



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ సాహిత్య ధృవ తార గడియారం రామకృష్ణ శర్మ అని సమ సమాజ సేవా ట్రస్ట్ నాయకులు అన్నారు. బుధవారం ఆలంపూర్ ఎంపిడిఓ కార్యాలయంముందు స్వాతంత్ర సమరయోధుడు కేం ద్ర సాహిత్య ఆవార్డు గ్రహీత గడియారం రామకృష్ణ శర్మ 105 జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ సమాజ సేవా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ గడియారం రామకృష్ణ శర్మ 1919 మార్చి 6న జన్మించారని వితంతువు వివాహాలను ప్రోచాహించడమే కాకుండా తాను స్వయంగా వితంతువును వివాహం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచార నీ తోటి బ్రాహ్మణులు వెలివేసిన లెక్క చేయలేదని అన్నారు. నైజాం ప్రభుత్వనికి వ్యేతిరేకంగా కర్నూల్ రేడియో ద్వారా ప్రసంగాలు చేశారని తెలుగు అంతరించి పోతుందనే భావనతో దేవులపల్లి రామానుజరావు తో కలిసి ఆంధ్ర సారస్వత పరిషత్ ను స్థాపించారు అని అన్నారు. ఆయన చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర సాహిత్య ఆవార్డు ఇచ్చిందని అన్నారు. ఆలంపూర్ లో హైస్కూల్ మ్యూజియం ఏర్పాటు కు కృషి చేశారని ఆలంపూర్ తాలుకాను గద్వాలలో కలపడానికి చేసిన కుట్రను పసిగట్టి గద్వాలలో విలినమయ్యే ప్రతిపాదన రద్దు చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గురుదేవ కరస్పాండెంట్ నందు, జాన్సన్ రాజు ఆశన్న నరసింహ మాలిక్ వెంకటరామయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలి
### - స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలో పాఠశాల హెడ్ మాస్టర్ పి.రేవతి



**ధరూర్ మేజర్‌న్యూస్:** ధరూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజన్ చేరి నందు బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుక నిర్వహించారు.. విద్యార్థులు వివిధ జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులుగా,ఉపాధ్యాయులుగా ఒక దినం విధులను నిర్వహించి విద్యార్థులకు విద్య బోధన చేశారు. అనంతరం ముగింపు సమావేశంలో పాఠశాల హెడ్ మాస్టర్ పి.రేవతి మాట్లాడుతూ విద్యార్థులు ఒకరోజు స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలలోనే కాకుండా నిత్యజీవితంలో కూడా ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగులుగా ఎదగడానికిగాను విద్యార్థులు కృషి చేయాలని విద్యార్థులకు రేవతి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలవతి, కిషోర్ చంద్ర, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై అవగాహన




**పానగల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రాల్లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని ఝాన్సీ భాయి హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006ను అధికమించి ఎవరైనా 18 ఏళ్లలోపు వయసున్న బాలికలకు వివాహం జరిపితే చర్యలు ఉంటాయని తెలిపారు, పోషకాహార పరిణామాలు, చిన్న వయస్సులో ప్రేమ పెళ్లిళ్ల కేసులు, విద్య యొక్క ప్రాముఖ్యత, మంచి స్పర్శ, చెడు స్పర్శ, నాశ ముక్త్ భారత్ అభియాన్ అంశాలపై, బాలల కోసం ఏర్పాటు చేసిన అత్యవసర చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098,112,100 లపై ఆమే విద్యార్థినీలకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు, సోషల్ వర్కర్ నరేందర్, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి హేమలత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ మార్కెటింగ్ పై విస్తృత ప్రచారం అవసరం - కెప్టెన్ విజయకుమార్




**మహబూబ్ నగర్ విద్యావుభాగం మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం మరియు ఐఏఎం కలకత్తా మేకింగ్ టైం ఇన్స్టిట్యూట్ వారి సమన్వయంతో డిజిటల్ మార్కెటింగ్ పై సర్టిఫికెట్ కోర్సు ముగింపు సందర్భంలో బుధవారం సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయకుమార్ మాట్లాడుతూ, డిజిటల్ మార్కెటింగ్ ప్రాముఖ్యతను మరియు ప్రస్తుత సమాజంలో డిజిటల్ టెక్నాలజీ వల్ల విద్యార్థులు ఈ కోర్సు వలన విద్యార్థులు సొంతంగా వెబ్సైట్ డిజైనింగ్ బ్లాక్ ను తయారు చేయడం నేర్చుకోవడం వల్ల వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందిని పేర్కొన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ కె భాస్కర్ మాట్లాడుతూ ,విద్యార్థులకు విద్యా రుణాలు డిజిటల్ రంగంలో ఉండే ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాలు మహా అనే పేరుతో డిజిటల్ మార్కెటింగ్ను ఉపయోగించి వారు చేస్తున్న మార్కెటింగ్ విధానాన్ని, విద్యార్థులు ప్రత్యేక ప్రతిభను కలిగి ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే ప్రేరణను కలిగించారు. కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి నాగలక్ష్మి ,వాసంతి ఇతర అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కన్నుల పండగల శివపార్వతుల కళ్యాణం



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తెల్లరాళ్ళపల్లి శ్రీ వీరభద్ర సమేత శివాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగలా నిర్వహించారు. ఉత్తర పీఠాధిపతి శ్రీవెంకట్‌చరణ్‌స్వామి ఆధ్వర్యంలో కళ్యాణం, కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమాలను చేపట్టారు, కార్యక్రమంలో కిషోర్ యాదవ్, కాకం హరీష్, మల్లేష్, కృష్ణయ్య దినేష్,ధర్మయ్య, ఆంజనేయులు, అనిల్, రామస్వామి, కృష్ణయ్య, ఎర్ర రాముడు, వీర శేఖర్, మినిగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దీవెన సభకు బయలుదేరిన నాయకులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పాలమూరు ప్రజా దీవెన సభకు మంగళవారం కల్వకుర్తి నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వాహనాలలో బయలు దేరారు. ఈ కార్యక్రమాన్ని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచులు బృంగి ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, జంగయ్య యాదవ్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, పర్వత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**అయిజ మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇరు పార్టీలు



సభలతో హోరెత్తిస్తున్నారు ఈ క్రమంలోనే తెలంగాణలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్లోని ఎంవిఎస్ కళాశాల ఆవరణలో ప్రజా దీవెన సభ పేరుమీద భారీ ఎత్తున సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ఉమ్మడి జిల్లా నుండి పలు మండలాలలో నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే ఐజ మండలం నుండి వివిధ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలి వెళ్లారు.

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల



ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు నవాబుపేట మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. పాలమూరు పార్లమెంటు సభ్యుడుగా వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నవాబ్ పేట కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా దీవెన సభ కి వెళ్లేందుకు సిద్ధం అయ్యి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘువీర శర్మ హజహర్ అలీ పుట్టి అంజయ్య కొల్లి నర్సింహులు కోట్ల రాజేష్ సత్యం బంక మల్లేష్ శ్రీహరి నర్సింహులు మణికంఠ తదితరులు ఉన్నారు.

# రాజ్యాధికారం సాధించే దిశగానే ఈ పొత్తులు

## - బీఎస్పీ నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి ఎంసి కేశవ్ రావు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** రాజ్యాధికారం సాధించే దిశగానే బిఆర్ఎస్ తో పొత్తులు పెట్టుకున్నట్టు ఆ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి ఎం సి కేశవరావు గారు అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సెక్యులర్ భావజాలం బలిగిన బిఆర్ఎస్ పార్టీతో బిఎస్పి పొత్తు పెట్టుకుందని, ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు బలపడితేనే అధికార పార్టీని ఎదుర్కొని ప్రశ్నించి ప్రజల పక్షాన నిలబడడానికి వీలవుతుందని వారన్నారు. కొంతమంది రాజకీయ అవగాహన లేని వారు దీనిని వ్యతిరేకిస్తున్నారని నాయకులు, కార్యకర్తలు వారి మాటలు పట్టించుకోవద్దని డాక్టర్. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని,ప్రజల సంక్షేమం కోసమే నిర్ణయం తీసుకుంటారని వారు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంతోషం తెలుపుతున్నారని బిఆర్ఎస్ పార్టీలోని నాయకులు కూడా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని పెద్ద ఎత్తున నాగర్కర్నూల్ పార్లమెంటు నుంచి అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించుకోవాలని అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయకుమార్ మరియు బీఎస్పీ నాయకులు ఉన్నారు.

# విద్యుత్ అంతరాయంలో వినియోగదారులు సహకరించాలి

**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు తేదీ 07.03.2024 గురువారం నాడు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 05:30 గంటల వరకు 33%ఖ౦% శాంతినగర్-2 ఫీడర్ లో లైన్లకు తాకే చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం తో పాటు ఇటిక్యాల మండలం, 33/11%ఖ౦% చాగపూర్ సబ్ -స్టేషన్ పరిధిలోని 11%ఖ౦% చాగపూర్ ఫీడరు లో విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టుతున్నందున చాగపూర్, వల్లూరు, బట్లదిన్నె గ్రామాలకు మరియు అలంపూర్ సబ్ -డివిజన్ యొక్క శాంతినగర్ సెక్షన్ మరియు మానోపాడ్ సెక్షన్ల పరిధిలోని వివిధ 33/11%ఖ౦% సబ్ -స్టేషన్ లైన శాంతినగర్, రాజోలి, మానోపాడ్ మరియు కలుకుంట్ల(శ్రీనగర్) విద్యుత్ సబ్ -స్టేషన్లలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయటం జరుగుతుంది. కావున పైన తెల్పిన ఆయా సబ్ -స్టేషన్ ల పరిధిలో మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాం. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరు. విద్యుత్ అధికారులు తెలిపారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి లక్ష్మణరావు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పనులను పరిశీలించిన లక్ష్మణరావు మండల పరిధిలోని రంగం పేట గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి లెవెలింగ్ పనులను సమానంగా నిర్వహించాలని అదేవిధంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన కూలీలకు కావలసిన త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లకు వారు సూచించారు అదేవిధంగా గ్రామాల్లో నర్సరీల మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు పోస్తూ పెంచాలని సూచించారు కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల కోడ్ కన్న ముందే ఐఆర్ ను 25%పెంచాలి

## -పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** పెరుగుతున్న దైనందిన ఖర్చులను దృష్టిలో పెట్టుకొని ఐఆర్ పెంచాలని పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలాగో 45% నుండి 50% వరకు ఫిట్మెంట్ తప్పక ఇస్తారని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆశాభావాన్ని కలిగి ఉన్న ఈ తరుణంలో, జరుగుతున్న కాలయాపనను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారువెంటనే ఇప్పుడిస్తున్న ఐఆర్ ను 5% నుండి 25%కి పెంచి అమలు చేయాలి అని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పడ్డ పిఆర్సి కమిటీ తో పాటే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ (ఇంటీరియం రిలీఫ్)ఐఆర్ 5%ను ప్రకటించారు. ఇది ఏ పాటికీ సరిపోదనే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు భావించినా తొందరలోనే పూర్తిస్థాయి పిఆర్సీలో పూర్తి స్థాయిలో ఫిట్మెంట్ పొందుతామని, అందులో ఉద్యోగుల డిమాండ్లన్నీ నెరవేర్చుకోవచ్చని భావించి వేచి ఉన్నందున, ఇప్పుడు పిఆర్సి పై ఫిట్మెంట్ మరియు ఇతర డిమాండ్ల సాధనకు పిఆర్సి కమిటీకి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న ప్రతిపాదనలు, వాటి అమలుపై కమిటీ సభ్యులు కసరత్తు చేసి సాధ్యాసాధ్యాలను, వాటికి అయ్యే వ్యయాలను అంచనా వేసి, తుది నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించడానికి నెలల కొద్దీ సమయం పట్టడం పరిపాటి. కనుక ప్రభుత్వం తన ఉద్యోగులకు వెంటనే 25% ఐఆర్ ప్రకటించాలి అని అన్నారు.

# జాయింట్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐజ కాంగ్రెస్ నాయకులు





**అయిజ మేజర్ న్యూస్:** ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి షెక్షావాలి ఆచారి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాకు నూతనంగా వచ్చి బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసులును బుధవారం రోజున తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో సన్మానించి బొకే అందజేశారు. అనంతరం శిక్షావలి ఆచారి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను సొంత పనులకు వాడుకుంటూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసేవారు అంటూ ప్రస్తుతం మన పరిపాలన, పరిపాలన ఉంది కాబట్టి మనం ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని మీ పని ఏంటో మీరు చేసుకుంటూ వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ సంక్షేమలాచారి టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు ఎస్ సుందర్రాజు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, మండల ఉపాధ్యక్షుడు దేవబండ లక్ష్మన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎండీ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## అక్రమ ఇసుక డంపును సీజ్



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండలంలోని వర్కూరు పెద్దవాగునుండి గ్రామ శివారులో కొందరుగ్రామస్తులు అక్రమ ఇసుకడంపు చేయగా పక్క సమాచారం ప్రకారం బుధవారం మండల తాసిల్దార్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఆర్ఐ శ్రీశైలం ఇసుక డంపును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరంగాచర్యలు తీసుకోవలసి వస్తుందని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## భక్తిగా శివ స్వాముల పడిపూజ



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మండల పరిధిలోని దేవుని గుట్ట తాండ గ్రామంలో బుధవారం శివ స్వాముల పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీశైలానికి తరలి వెళుతున్న శివ స్వాములకు గ్రామ మాజీ సర్పంచ్ రాములు నాయక్ అన్నదానం ఏర్పాటు చేశారు. శివ స్వాములకు పూలదండలు వేసి సాగనంపారు. కార్యక్రమంలో శంకర్ నాయక్, వెంకట్ నాయక్, బాలు నాయక్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా దీవన సభకు బయలుదేరిన నాయకులు

**మాగనూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ లో బుధవారము నిర్వహించే కాంగ్రెస్ ప్రజా దీవన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొను బహిరంగ సభకు మాగనూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వాహనాల్లో బయలుదేరారు. వెళ్లిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాజీ ఎంపిటిసి మౌలాలి. శివరాంరెడ్డి ,నరసింహారెడ్డి, ముద్దు రాములు, నర్సింలు, డాక్టర్ కృష్ణయ్య, లక్ష్మప్ప మీద గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం గోటూరు గ్రామం లో పాలమూరు



ప్రజా దీవేనా సభకు బయలు దేరిన గోటూరు నాగిరెడ్డి యువ సేన

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** పాలమూరు జిల్లా కేంద్రంలో ఎంవిఎస్



కళాశాలలో బుధవారం కాంగ్రెస్ ప్రజా దీవెన న్యాయ యాత్ర ముగింపు సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానుండడంతో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి పట్టణంలోని ఒకటో వార్డు రాయిగడ్డ కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ప్రజాదీవెన యాత్ర ముగింపు సభకు బయలుదేరిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు బ్రహ్మచారి, నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారుడు మండ్ల దేవన్న నాయుడు, వంశమాని మోహన్, ఆర్.టి కిరణ్, మోహన్ రాజ్, సుగుర్ భాస్కర్, కోట బాలు, బీచుపల్లి, చుక్క చింటూ, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## చేనేత కార్మికులకు గద్వాల చేనేత పార్కులో ప్లాట్లు చేసి కార్మికులకు ఇవ్వాలి



**గద్వాల మేజర్ న్యూస్ :** తెలంగాణ చేనేత ఐక్యవేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాపోలు వీర మోహన్ మేడం రామకృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసిన నడిగడ్డ చేనేత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా చేనేత మంత్రి తో 2008వ సంవత్సరం నడిగడ్డ చేనేత కార్మికుల అభివృద్ధి కొరకు ఇచ్చినటువంటి హ్యాండ్లూమ్ పార్క్ ను తక్షణమే అభివృద్ధి చేయాలని మంత్రి ని కోరడం జరిగింది అదేవిధంగా గద్వాల ప్రాంతం నందు చేనేత వృత్తిపై జీవనాధారం కొనసాగిస్తున్నటువంటి చేనేత కళాకారులు చాలామందికి నివసించడానికి నివాస గృహాలు లేక అద్య నివాసాలలో జీవనం గడుపుతున్న సందర్భంగా వారికి ఈ యొక్క హ్యాండ్లూమ్ పార్క్ లో అర్హులైన చేనేత కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు స్కీం లో భాగంగా ఈ యొక్క హ్యాండ్లూమ్ పార్క్ లో నివాస స్థలాల నుంచి ఇందిరమ్మ ఇల్లు స్కీం లో చేనేత కార్మికులకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని అందుకు అధికారులను ఆదేశించాలని మంత్రి ని కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందిస్తూ ఈ యొక్క హ్యాండ్లూమ్ పార్క్ పైన తక్షణమే అధికారులతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా గత ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా నేతన్నకు చేయూత (త్రిఫ్ట్ ఫండ్ స్కీం) మరియు చేనేత మిత్ర పథకానికి సంబంధించిన బడ్జెట్ను తక్షణమే రిలీజ్ చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత సహకార సంఘం ఎన్నికలు పది సంవత్సరాలు పూర్తయిన ఎన్నికలు నిర్వహించలేదు గత ప్రభుత్వం కాబట్టి తక్షణమే చేనేత సహకార సంఘాలు ఎన్నికలు నిర్వహించాలని చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ మంజూరు చేసి సంఘాలను అభివృద్ధి చేయాలని చేనేత ఉత్పత్తులను డిస్కో ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్ని నాగరాజు వీరన్న, శంకర్, చేనేత ఐక్యవేదిక నాయకులు.

## మార్చి ఎనిమిది మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఖోఖో పోటీలు



**మక్తల్, మేజర్ న్యూస్:** మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ,ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ మక్తల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 8న శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఓపెన్ టు ఆల్ మహిళలకు, ఖోఖో పోటీలను సాయిజ్యోతి ఉన్నత పాఠశాల మక్తల్ సంగబండ రోడ్డులో నిర్వహిస్తున్నామని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపారు. గెలుపొందిన వారికి నగదు బహుమతి తో పాటు మెమొంటోళ్లను, మెడల్స్ ను అందజేస్తామని. ఈ పోటీలలో పాల్గొను క్రీడాకారిణులకు మధ్యాహ్న భోజనము కలదు. ఓడిన జట్లకు కూడా బహుమతులను అందజేస్తామని బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలలో పాల్గొను జట్ల వివరాలను ఈ నెల 7 తేదీ లోపల తెలపాలని ఆయన కోరినారు. అలాగే మహిళలను సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఈ ఖోఖో పోటీలు పీఈటీలు బి.రూప, పి.సౌమ్య, స్వరూప, యం.రాజేశ్వరి, ఎ.శ్రీవాణి మీనా కుమారి, స్వప్న,బి.పుష్ప ఆధ్వర్యంలో జరుగుతాయని ఆయన తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా చింతల నాగరాజు ఎన్నిక



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం రోజు జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తీతస్థాయి సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ జిల్లా కార్యదర్శి నరసింహ సమక్షంలో ఉప్పునుంతల మండలం కంసాన్పల్లి గ్రామానికి చెందిన చింతల నాగరాజును జిల్లా సహాయ కార్యదర్శిగా జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల సమస్యల పట్ల జిల్లా వ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేసి వారి సమస్యలను అధ్యయనం చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు కేంద్ర ప్రభుత్వం రోజుకు 600 రూపాయల చొప్పున కూలి చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశాలలో అనివార్యంగా ప్రమాదాలు జరిగితే 50 లక్షల ఎక్స్గ్రేసి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## దళిత జర్నలిస్టు ఫోరమ్ డైరీని ఆవిష్కరించిన జెడ్పీ చైర్మన్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత చేతుల మీదుగా దళిత జర్నలిస్టుల ఫోరం 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా ఉంటూ సమాజాభివృద్ధి కోసం నిరంతరం పోరాడే ఏకైక శ్రామికులని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను తీర్చేందుకు, వారి అభ్యున్నతికై తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్, జర్నలిస్టులు ముకుంద రావు, రాఘవ గౌడ్, విజయ్, తాటికుంట తిరుమల్, సుగంధర్ నాథ్, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, ఆనంద్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా సన్మానం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాలలో గణిత శాస్త్రం సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్. సత్యన్న "సమ్ ఫిక్స్డ్ పాయింట్స్ తెఓరేంస్ ఇన్ ఫుజ్య్ అండ్ మెంగెర్ స్పేస్ అనే అంశంపై ప్రఖ్యాతిగాంచిన డాక్టర్. వి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. డి. శ్రీపతినాయుడు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా" పి. లవీన మంజులత, కళాశాల ఏఓ మగ్బుల్ అహ్మద్, ఎ. మనోజ్ కుమార్ తదితర అధ్యాపక బృందము, అధ్యాపకేతర సిబ్బంది వారు డాక్టరేట్ పట్టా పొందిన డా సత్యన్న ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

## - భీమా చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే బీరం



**పానగల్, మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దొంతనమోని నాగన్న అనే వ్యక్తి గత నాలుగు నెలల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందగా అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో పార్టీ సభ్యత్వం ద్వారా చేసిన ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల భీమా చెక్కును బుధవారం ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య నాయుడు ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, కృష్ణ నాయకులు దశరథ నాయుడు, రవీందర్ గౌడ్,హనుమంత్ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

# నీళ్లు లేక ఎండుతున్న మొక్కలు





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** కోట్లు ఖర్చుపెట్టి నారాయణపేట జిల్లా పట్టణంలో మెయిన్ రోడ్డు మద్యలో సింగారం రోడ్డు నుండి నర్సిరెడ్డి చౌరస్తా నుంచి మోసాట్ చివరి వరకు, అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ఏర్పాటు చేసిన మొక్కలకు గత కొన్ని రోజులుగా అధికారులు నీళ్ళు పట్టించకపోవడం వల్ల ఎండాకాలం ప్రారంభ దశలో ఎండలకు తట్టుకోలేక మొక్కలు నిట్టనిలు ఉన్న వాడి పోతున్నాయి. అసలే ఎండాకాలం, మిగతా మొక్కలు కూడా వాడిపోయే అవకాశం ఉంది. ఎండాకాలం మొత్తం ఇలాగే వదిలేస్తే ఒక్క ముక్క కూడా మిగిలే అవకాశం లేదు అని కాబట్టి వెంటనే అధికారులు స్పందించి మొక్కలకు నీళ్లు ప్రతి రోజూ పట్టించి, మిగతా ముక్కలని వాడిపోకుండా జాగ్రత్త పడాలని నారాయణపేట ప్రజలు వాపోతున్నారు.

# ఘనంగా నారీ శక్తివందన్ నిర్వహణ






**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ నిర్ణయం మేరకు బుధవారం పాలమూరు పట్టణ కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నారీ శక్తి వందన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని వర్చువల్గా మహిళలకు వినిపించారు.బిజెపి నాయకులు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు అన్నిటిని కూడా సాక్షాత్తు ప్రధానమంత్రి వారికి వివరించారు. ముస్లిం మహిళలకు ట్రిబుల్ తలాక్ కారణంగా జీవితాలు నష్టపోతున్న సందర్భంలో ఆ చట్టాన్ని రద్దుచేసి ముస్లిం మహిళలకు బాసటగా నిలిచింది బిజెపి అన్నారు. ఆడపిల్ల పుడితే భారంగా భావించేటటువంటి రోజుల్లో ప్రతి పుట్టిన ఆడపిల్లకు బాసటగా నిలిచి నరేంద్ర మోడీ ప్రభుత్వం భేటీ పడావో బేటి బచావో కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. రక్షణ రంగంలో త్రివిధ దళాల్లో మహిళలకు భాగస్వామ్య కల్పించి నారీ శక్తిని ప్రపంచానికి చాటిన ఘనత ఈరోజు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి నరేంద్ర మోడీ కి దక్కిందన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను రాజకీయంగా అభివృద్ధి చేసేటువంటి కార్యక్రమాన్ని తీసుకున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని ఈ సందర్భంగా మహిళలకు వివరించారు. అనేక రంగాలలో అభివృద్ధి చెందుతున్నటువంటి మహిళలకు ఫ్లాష్ లైట్ ల ద్వారా అభివాదం తెలియజేసి వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి .డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ. ఎ పి జితేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీ ఎ పి మిథున్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీ. శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అచ్చిగట్ల అంజయ్య పలువూరు మోర్చ మరియు ముక్య నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ అవగాహన కై ముగ్గుల పోటీలు

## : జిల్లా కలెక్టర్.పి.ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్ :** ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడమే ధ్యేయంగా అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహించాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ అవగాహన కార్యక్రమం స్వీప్ లో భాగంగా జిల్లాలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నందు 07.03.2025 ఉదయం 9:30 నిమిషాలకు ముగ్గుల పోటీ కార్యక్రమం ఉంటుందని మహిళలందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఎన్నికలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ప్రజలను కలెక్టర్ కోరారు. ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని, ప్రజాస్వామ్య%శీ% తిరిగి ఓటరును కాపాడుతుందని, ఓటు అనే ఆయుధాన్ని ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. ఓటింగ్ శాతాన్ని పెంచడమే ధ్యేయంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని దానిలో భాగంగా స్వీప్ ఆధ్వర్యంలో జిల్లాలో ముగ్గుల పోటీలు నియోజకవర్గస్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని డి ఆర్ డి ఓ పి డి చిన్న ఓబులేసు ప్రజలను కోరారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన



**పానగల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కిష్టాపూర్ తాండ రేమొద్దుల గ్రామాలలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం పానగల్ ఎంపీడీవో కోటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలకు పలు సూచనలు చేశారు, రోజురోజుకు ఎండలు పెరుగుతున్న దృశ్య ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, కూలీల కోసం ప్రభుత్వం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తుందని తెలిపారు, పనులకు కూలీలు అధికంగా హాజరయ్యే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ కృషి చేయాలన్నారు, అనంతరం గ్రామాలలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను ఆయన పరిశీలించారు, కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రుసుము లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలి

## - జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య
## - తహసీల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా
## - నాయకుల అరెస్ట్.. విడుదల



**జడ్చర్ల మేజర్ న్యూస్:** ఎలాంటి రుసుము వసూలు చేయకుండా ఎల్ ఆర్ ఎస్ విధానం అమలు చేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల ఎమ్మార్వో కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తు కొత్తగా ల్యాండ్ రేగులరైజేషన్ స్కిమ్‌ను తీసుకరావడం జరిగిందన్నారు. దాని వల్ల బీదప్రజలకు భారం పడుతుందన్నారు. ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా బిఆర్ఎస్ నాయకులను ఎస్ఐ చంద్రంమోహన్ అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ, పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మురళి, ఇంతియాజ్ ఖాన్, కౌన్సిలర్లు రఘురామ్ గౌడ్, లత, చైతన్య, రమేష్, సతీష్ దేవా, నంద కిషోర్, నాయకులు శంకర్ నాయక్, పరమటయ్య, బికెఆర్, శ్రీనివాస్ యాదవ్, కరాటే శ్రీను, హఫీజ్, రవి శంకర్, రామ్మోహన్, బాలు, గిరి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112, 7702532903